# బాల్యవివాహాలపై అవగాహనా కార్యక్రమం



అయిజ మే 27 (వుదయం ప్రతినిధి):జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండల పరిధిలోని పులికల్ గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల మహిళా వారోత్సవాల్లో భాగంగా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పోష్ ఆక్ట్ బాల్య వివాహ నిరోధక చట్టం పై అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా జిల్లా బాలల సంరక్షణ కౌన్సిలర్ సురేష్ హాజరై మాట్లాడుతూ మహిళలకు కార్యాలయాలు, విద్యాసంస్థలు, ఇతర పనిస్థలాల్లో లైంగిక వేధింపుల నుండి రక్షణ కల్పించే పోష్ చట్టం గురించి విపులంగా వివరించారు. పనిస్థలాల్లో మహిళల పట్ల అసభ్య ప్రవర్తన, అనుచిత వ్యాఖ్యలు, వేధింపులు, బెదిరింపులు, అనవసరంగా తాకడం, అసభ్య సందేశాలు పంపించడం వంటి చర్యలు చట్టరీత్యా నేరమని తెలియజేశారు. పోష్ చట్టం ప్రకారం ప్రతి కార్యాలయంలో అంతర్గత ఫిర్యాదు కమిటీ (×త్వతీఱఖశ్రీ జశీఎ- జూశ్రీఖఱత్ం జశీఎఎ్‌వవ - ×జజ) ఏర్పాటు చేయడం తప్పనిసరి అని, మహిళలు ఎదుర్కొనే లైంగిక వేధింపులపై గోప్యంగా ఫిర్యాదు చేసే హక్కు వారికి ఉందని వివరించారు. బాధిత మహిళలకు చట్టపరమైన రక్షణతో పాటు మానసిక ధైర్యం కల్పించడం ఈ చట్టం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. అలాగే బాల్య వివాహాల వల్ల కలిగే శారీరక, మానసిక, సామాజిక దుష్పరిణామాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని, బాలికలకు 18 సంవత్సరాలు, బాలురకు 21 సంవత్సరాలు నిండిన తర్వాత మాత్రమే వివాహాలు జరపాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్వైజర్ తెల్లమ్మ, పంచాయతీ కార్యదర్శి విష్ణు, అంగన్వాడీ టీచర్స్ సావిత్రి, శోభ, ఆశ కార్యకర్తలు,

# ప్రభుత్వ పాఠశాలల సమస్యలను వెంటనే పరిష్కరించాలి : ఏబీవీపీ



అయిజ మే 27 (వుదయం ప్రతినిధి) అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) అయిజ శాఖ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఐజ నగర సంయుక్త కార్యదర్శి నరేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్న సమస్యలపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కొరత, ఉపాధ్యాయుల ఖాళీలు, తగిన విద్యా సామగ్రి లేకపోవడం వల్ల విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో పరిస్థితి మరింత దయనీయంగా ఉందని, ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలలు విద్యను పూర్తిగా వ్యాపారంగా మార్చి విద్యార్థులు, వారి తల్లిదండ్రులపై అధిక ఫీజుల భారం మోపుతున్నాయని విమర్శించారు.

విద్య హక్కు అయినప్పటికీ, కొన్ని ప్రైవేట్ విద్యాసంస్థలు అధిక ఫీజులు వసూలు చేస్తూ మధ్యతరగతి, పేద కుటుంబాలను ఆర్థికంగా ఇబ్బందులకు గురిచేస్తున్నాయని అన్నారు. ప్రభుత్వం ఇటువంటి పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకుని ఫీజు దోపిడీని అరికట్టాలని కోరారు. కొత్త విద్యా సంవత్సరం ప్రారంభమైన మొదటి రోజునే ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్, స్కూల్ యూనిఫామ్‌లు అందించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని తెలిపారు. విద్యార్థులు విద్యాభ్యాసంలో ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా అన్ని సౌకర్యాలను ముందుగానే సిద్ధం చేయాలని సూచించారు. ముఖ్యంగా పేద, గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపాలని అన్నారు. అలాగే ప్రైవేట్ పాఠశాలల్లో పేద విద్యార్థులకు 25 శాతం ఉచిత సీట్లు కేటాయించే విధానాన్ని కచ్చితంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. విద్యా హక్కు చట్టం ప్రకారం పేద విద్యార్థులకు

ఉచిత విద్య అందించాల్సిన బాధ్యత ప్రైవేట్ పాఠశాలలపై ఉందని గుర్తుచేశారు. కానీ అనేక ప్రైవేట్ పాఠశాలలు ఈ నిబంధనలను పట్టించుకోకుండా వ్యవహరిస్తున్నాయని, ప్రభుత్వం వెంటనే తనిఖీలు నిర్వహించి చట్టాన్ని కచ్చితంగా అమలు చేయాలని కోరారు. ఫీజు నియంత్రణ చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలు చేసి, ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా , అనుమతులు లేకుండా నడుస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడే విద్యాసంస్థలను ఉపేక్షించకూడదని అన్నారు. ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసి, ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ కార్యకర్తలు వెంకటేష్, శ్రీహరి, విష్ణు, నందకిషోర్, వివేక్,

# కోట నిరంజన్ రెడ్డి అకాల మరణం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది

**మడక ఉపసర్పంచ్ మృతి పట్ల ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణరావు సంతాపం**



పెద్దపల్లి, మే 27: (వుదయం కరస్పాండెంట్ న్యూస్)రోడ్డు ప్రమాదంలో ఓదెల మండలం మడక గ్రామ ఉపసర్పంచ్ కోట నిరంజన్ రెడ్డి మృతి చెందడం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు అన్నారు.బుధవారం ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో నిరంజన్ రెడ్డి మృతి చెందగా, గురువారం సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి హుటాహుటిన చేరుకున్న ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణరావు ఆయన పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. రోడ్డు ప్రమాదానికి సంబంధించిన వివరాలను పోలీసులను అడిగి తెలుసుకున్న ఆయన, నిరంజన్ రెడ్డి మరణ వార్త తనను తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందన్నారు.నిరంజన్ రెడ్డి రెండు పర్యాయాలు మడక గ్రామ ఉపసర్పంచ్‌గా ఎన్నికై ప్రజలకు నిస్వార్థ సేవలు అందించి ప్రజల మన్ననలు పొందారని కొనియాడారు. కాంగ్రెస్ పార్టీకి ఆయన అందించిన సేవలు మరువలేనివని పేర్కొన్నారు."తమ్ముడు నిరంజన్ రెడ్డి మరణం మాకు తీరని లోటు. వారి కుటుంబానికి పార్టీ అండగా ఉంటుంది" అని ప్రభుత్వ విప్ హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ బీసీ సెల్ జిల్లా అధ్యక్షున్ని పరామర్శించిన జువ్వడి కృష్ణారావు



కోరుట్ల మే 27 (వుదయం ప్రతినిధి) జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు గడ్డం వెంకటేష్ గౌడ్ బుధవారం కోరుట్ల పట్టణంలో రోడ్డు ప్రమాదానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వడి కృష్ణారావు ఆసుపత్రికి వెళ్లి వెంకటేష్ గౌడ్ ను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు ఈపరామర్శ లో జువ్వాడి కృష్ణారావు తో పాటు కోరుట్ల మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి కోరుట్ల నియోజకవర్గ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ గుంజ రేణుకను సన్మానించిన కాంగ్రెస్ అధికార ప్రతినిధి షేక్ షావలి ఆచారి



అయిజ మే 27 (వుదయం ప్రతినిధి)జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండలంలోని తుపత్రాల గ్రామనికి చెందిన వడ్డే నాగేష్ కుటుంబాన్ని పరామర్శించుటకు బుధవారం వచ్చారు. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు ఆమెకు ఘన స్వాగతం పలికి శాలువా పూలమాలలతో సత్కరించారు. తరువాత తుపత్రాల గ్రామానికి వెళ్లి వడ్డే నాగేష్ కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె ఆర్డీవోతో మాట్లాడుతూ బాధిత కుటుంబానికి ప్రభుత్వ పరంగా 4 లక్షలు ఎక్సగ్రేషియా వచ్చేటట్టు చూడాలని, వారి కుటుంబానికిని హామీ ఇచ్చారు. అనంతరం నాగేష్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. భవిష్యత్తు లో కుటుంబానికి అండగా ఉంటానని తెలిపారు. వడ్డెర సంక్షేమ సంఘం ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు బండల వెంకటస్వామి, డిసిసి ఉపాధ్యక్షుడు సంజీవ్ కుమార్, భూమయ్య, పాండురంగ, మద్దిలేటి, సులోచనమ్మ, ఉత్తనూరు జయ్యన్న, తదితరులు పాల్గొన్నారు.

# టిప్పర్ ఢీకొని యువకుడు మృతి

## సుల్తానాబాద్‌లో ఘోర రోడ్డు ప్రమాదం
## కాట్నపల్లి ఎస్సారెస్పీ కాలువ వద్ద విషాదం
## వెనుక నుంచి ఢీకొట్టిన బూడిద లోడు టిప్పర్



పెద్దపల్లి, మే 27: (వుదయం కరస్పాండెంట్ న్యూస్) మండలంలోని కాట్నపల్లి ఎస్సారెస్పీ కాలువ సమీపంలో శుక్రవారం మధ్యాహ్నం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు దుర్మరణం పాలయ్యాడు.పోలీసుల వివరాల ప్రకారం ఓదెల మండలం మడక గ్రామానికి చెందిన కోట నిరంజన్ రెడ్డి, నాంసానిపల్లి గ్రామానికి చెందిన పోతుగంటి రాజుతో కలిసి బైక్‌పై కరీంనగర్ వైపు వెళ్తుండగా, కాట్నపల్లి ఎస్సారెస్పీ కాలువ వద్దకు చేరుకోగానే అదే దిశగా బూడిద లోడుతో వెళ్తున్న టిప్పర్‌ను డ్రైవర్ అతివేగంగా, నిర్లక్ష్యంగా నడుపుతూ బైక్‌ను వెనుక నుంచి ఢీకొట్టాడు.ఈ ప్రమాదంలో ఇద్దరూ రోడ్డుపై పడిపోగా, కోట నిరంజన్ రెడ్డి నడుము భాగంపై టిప్పర్ టైరు ఎక్కడంతో తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే అంబులెన్స్‌లో ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.మరోవైపు పోతుగంటి రాజుకు స్వల్ప గాయాలైనట్లు సమాచారం.మృతుడి భార్య కోట అపర్ణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చంద్రకుమార్ తెలిపారు.

# వరి ధాన్యం కొనుగోళ్లు మరింత వేగవంతం చేయాలి...

**24గంటల వ్యవధిలోనే రైతుల ఖాతాల్లో ధాన్యం చెల్లింపులు...**
**తడిసిన ప్రతి ధాన్యం గింజ కొనుగోలు చేస్తాం...**
**రానున్న 3-5 రోజుల్లో ధాన్యం కొనుగోళ్లు 100 శాతం పూర్తి చేయాలి...**
**పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి**

జగిత్యాల మే 27 (వుదయం ప్రతినిధి)

ధాన్యం కొనుగోళ్లపై రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో జగిత్యాల కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ జిల్లా సూపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ పాల్గొన్నారు ఈ సందర్భంగా రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే 3-4 రోజుల్లో ధాన్యం కొనుగోళ్లు 100 శాతం పూర్తయ్యేలా జిల్లా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు రాష్ట్రంలో కొన్ని జిల్లాల్లో అకాల వర్షం పడినందున జిల్లా కలెక్టర్లు కొనుగోలు కేంద్రాలను క్షేత్ర స్థాయిలో పరిశీలించి తడిసిన ప్రతి ధాన్యం గింజ కొనుగోలు చేస్తామని రైతులకు తెలియజేయాలన్నారు తేదీ 28 5 2026 గురువారం బక్రీద్ పండగ ఉన్నందున డ్రైవర్లు అందుబాటులో లేకుంటే స్థానిక డ్రైవర్లను ఉపయోగించుకోవాలన్నారు అదేవిధంగా ఇసుక రవాణా సిమెంట్ కొరకు ఉపయోగించే లారీలను వరి ధాన్యం కొనుగోళ్ల కొరకు తప్పనిసరిగా ఉపయిగించాలని ఆదేశించారు స్థానికంగా ఉండే హమాలీలు రవాణా సమస్యల పరిష్కారానికి జిల్లా ఇంచార్జి మంత్రులు ప్రజాప్రతినిధులు అధికారులు సమన్వయంతో అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు అకాల వర్షాలకు రైతులు భయపడుతున్న నేపథ్యంలో మొత్తం వరి ధాన్యం కొనుగోళ్లు పూర్తయ్యే వరకు జిల్లా కలెక్టర్లు పూర్తి స్థాయిలో ధాన్యం కొనుగోళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు కొనుగోలు కేంద్రాల నిర్వహకులు డాటా ఎంట్రీ చేసిన కొన్ని గంటల్లోనే డబ్బులు రైతుల ఖాతాలో జమవుతాయన్నారు తేదీ 28 5 2026 గురువారం బక్రీద్ పండగ రోజున కూడా రైతుల ఖాతాల్లో అవుతున్నాయని ఈ సందర్భంగా తెలిపారు దేశంలోనే కని విని ఎరుగని రీతిలో వరి ధాన్యం దిగుబడి రాష్ట్రంలో అయిందని తెలిపారు రైతుల పక్షపాత ప్రభుత్వం రైతులకు మేలు చేసే ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని ఈ సందర్భంగా అన్నారు హమాలీ గోదాములు రవాణా సమస్యలు ఉంటే సివిల్ సప్లై శాఖ పూర్తి సహకారం అందిస్తుందన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణ రావు ల ఆదేశాల మేరకు రానున్న 3-4 రోజుల్లో జిల్లాలోని వరి ధాన్యం కొనుగోళ్ళను పూర్తి స్థాయిలో పూర్తి చేస్తామని తెలిపారు జిల్లాల్లో 441 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని కొనుగోలు చేసిన వరి ధాన్యాన్ని 96 రైస్ మిల్లులకు తరలిస్తున్నామని 4.04 లక్షల మెట్రిక్ టన్నులు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చిందని తెలిపారు ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)బిఎస్ లత ఆర్డీవోలు జిల్లా స్థాయి సంబంధిత అధికారులు కలెక్టరేట్ ఏవో తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యేకి వినతిపత్రం ఇచ్చిన సన్నాయి, డోలు ఇనాందారులు




అలంపూర్ మే 27 (వుదయం ప్రతినిధి) జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం అలంపూర్ మున్సిపాలిటీ కేంద్రంలో శ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి దేవాలయం నందు తలనీలాలు చేయుటకు కళ్యాణకట్ట ఏర్పాటు గురించి ఎమ్మెల్యే విజయుడుకి అలంపూర్ సన్నాయి, డోలు ఇనాం దారుల ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించడం జరిగినది. మా పూర్వీకుల నుండి దేవాలయము నకు వచ్చు భక్తులు తలనీలాలు తీయడం ఆనవాయితీగా వస్తుంది. ఎంతో ప్రసిద్ధి చెందిన దక్షిణ కాశి పుణ్యక్షేత్రంలో నేటికీ కల్యాణ కట్ట లేకపోవడం వలన తలనీలాలు చేసుకొనుటకు వచ్చు భక్తులు ఇబ్బందులకు గురి అవుతున్నారు. కావున మా పై దయవుంచి కళ్యాణ కట్ట ఏర్పాటు చేసి భక్తులకు వసతి, మా కుటుంబాలకు జీవనోపాధి కల్పించగలరని తెలిపారు. దీని గురించి ఎమ్మెల్యే మాట్లాడుతూ సానుకూలంగా స్పందించారు. త్వరలో ఈ విషయాన్ని దేవదాయ శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో సన్నాయి, డోలు ఇనాం దారులు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# గుండెపోటుతో యువ కార్మికుడు మృతి

**డాక్టర్ అందుబాటులో లేకపోవడంతోనే ఘటన జరిగిందని సహోద్యోగుల ఆవేదన**



మల్హారావు, మే 27 (వుదయం న్యూస్)తాడిచర్లలోని ఏఎంఆర్ కంపెనీలో పనిచేస్తున్న ఓ యువ కార్మికుడు గుండెపోటుతో మృతి చెందిన ఘటన బుధవారం చోటుచేసుకుంది.సహ ఉద్యోగుల కథనం ప్రకారం కరీంనగర్ జిల్లా హుజురాబాద్ మండలం కొత్తపల్లి ఇందిరానగర్ కాలనీకి చెందిన కొండ్ర వెంకటేష్ (30), గత మూడు సంవత్సరాలుగా ఏఎంఆర్ కంపెనీలో డోజర్ ఆపరేటర్‌గా పనిచేస్తూ కంపెనీ క్యాంపులోనే ఉంటున్నాడు.బుధవారం ఉదయం విధులకు హాజరైన వెంకటేష్‌కు ఉదయం 6:30 నుంచి 7 గంటల సమయంలో ఛాతిలో నొప్పి రావడంతో ఏఎంఆర్ హాస్పిటల్‌లో ప్రాథమిక చికిత్స తీసుకున్నట్లు సమాచారం.అయితే కొద్దిసేపటికే నొప్పి తీవ్రం కావడంతో మెరుగైన చికిత్స కోసం భూపాలపల్లిలోని యోధ ఆస్పత్రికి తరలించారని, అక్కడి నుంచి ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకెళ్తుండగా మార్గమధ్యంలో మృతి చెందినట్లు తెలిసింది.కార్మికులకు సేవలందించాల్సిన డాక్టర్ శ్రీకాంత్ విధుల్లో అందుబాటులో ఉంటే ఈ ఘటన జరిగి ఉండేదికాదని సహోద్యోగులు ఆవేదన వ్యక్తం చేశారు. వైద్యుడు ఎప్పుడు అందుబాటులో ఉంటారో, ఎప్పుడు ఉండరో తెలియని పరిస్థితి ఉందని ఉద్యోగులు పేర్కొన్నారు.కంపెనీ యాజమాన్యం కార్మికుల ఆరోగ్య భద్రతపై ప్రత్యేక దృష్టి సారించి, అత్యవసర వైద్య సేవలను ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంచాలని పలువురు కార్మికులు కోరుతున్నారు.ఈ విషయంపై కొయ్యూరు ఎస్సై నరేష్‌ను వివరణ కోరగా, ఇప్పటివరకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని తెలిపారు.

# ధాన్యం కొనుగోళ్లలో ప్రభుత్వం పూర్తిగా విఫలం: మహేశ్వర్ రెడ్డి

**కొనుగోలు కేంద్రాల్లో వరి ధాన్యం కుప్పలు.. రైతులు తీవ్ర ఇబ్బందులు**
**రైతు గోస -- బీజేపీ భరోసా పర్యటనలో బీజేపీ నేతల విమర్శలు**



పెద్దపల్లి, మే 27: (వుదయం కరస్పాండెంట్ న్యూస్)రాష్ట్ర ప్రభుత్వం రైతులు పండించిన వరి, మక్కలు, శెనగలు, కందుల కొనుగోళ్ల విషయంలో పూర్తిగా విఫలమైందని బీజేపీ ఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి ఆరోపించారు.రైతు గోస -- బీజేపీ భరోసా పర్యటనలో భాగంగా పెద్దపల్లి జిల్లా మంథని మండలం గుంజపడుగు గ్రామంలోని వరి కొనుగోలు కేంద్రాన్ని పెద్దపల్లి జిల్లా మాజీ అధ్యక్షుడు చంద్రుపట్ల సునీల్ రెడ్డి ఆధ్వర్యంలో ఎంపీలు ఈటెల రాజేందర్, రఘునందన్ రావుతో కలిసి బుధవారం పరిశీలించారు.

ఈ సందర్భంగా మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 80 శాతం ధాన్యం కొనుగోలు పూర్తయ్యిందని చెబుతున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో మాత్రం కొనుగోలు కేంద్రాల్లో లక్షల క్వింటాళ్ల వరి ధాన్యం పేరుకుపోయి ఉందన్నారు.మంత్రి శ్రీధర్ బాబు సొంత నియోజకవర్గంలో కూడా ఇదే పరిస్థితి నెలకొనడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని విమర్శించారు. రైతులు పండించిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి రైస్ మిల్లులకు తరలించే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.కొనుగోలు కేంద్రాల్లో లారీల కొరత తీవ్రంగా ఉండటంతో ధాన్యం తరలింపు నిలిచిపోతోందని, దీనివల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.ప్రభుత్వం రైతులను పూర్తిగా విస్మరించిందని ఆరోపించిన మహేశ్వర్ రెడ్డి, చివరి గింజ వరకు ధాన్యం కొనుగోలు చేయకపోతే బీజేపీ తరఫున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.ఇప్పటికైనా ప్రభుత్వం మొద్దు నిద్ర వీడి రైతుల సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలని హితవు పలికారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అంజిరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చల్ల నారాయణరెడ్డి, స్టేట్ కౌన్సిల్ మెంబర్ కొండపాక సత్యప్రకాశ్, మాజీ ఎమ్మెల్యే బొడిగ శోభ, చంద్రుపట్ల కీర్తిరెడ్డి, కందుల సంధ్యారాణి, జిల్లా ప్రధాన కార్యదర్శి కోమల అశోక్, జిల్లా ఉపాధ్యక్షుడు మచ్చగిరి రాము, జిల్లా కార్యదర్శి గట్టయ్య, కౌన్సిల్ సభ్యులు బోగోజు శ్రీనివాస్, మండల అధ్యక్షుడు వీరబోయిన రాజేందర్, పట్టణ అధ్యక్షుడు సబ్బాని సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లు త్వరగా పూర్తి చేయాలి

**అకాల వర్షాలకు రైతులకు ఇబ్బంది కలుగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి...**
**మిల్లులకు వచ్చిన ధాన్యాన్ని 24 గంటల్లో అన్లోడింగ్ చేయాలి...**
**జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్**





కోరుట్ల మే 27 (వుదయం ప్రతినిధి) జిల్లాలో వరి ధాన్యం కొనుగోళ్ల సేకరణ ప్రక్రియ పర్యవేక్షణలో భాగంగా జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ బుధవారం జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం వర్షకొండ మెట్ పెల్లి మండలం రామ లచ్చక్క పేట గ్రామాల్లోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా పరిశీలించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలకు వచ్చిన వరి ధాన్యాన్ని మ్యాచర్ వచ్చిన వెంటనే ఆలస్యం లేకుండా తూకం వేసి మిల్లులకు తరలించాలని అధికారులను ఆదేశించారు రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సకాలంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు

ధాన్యం తూకం నిల్వ రవాణా ప్రక్రియల్లో ఎటువంటి నిర్లక్ష్యం ఉండకూడదని రైతులకు సమగ్ర సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు తెలిపారు అదేవిధంగా ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే డాటా ఎంట్రీ ఆన్లైన్ చేసి రైతులకు ఖాతాలో డబ్బులు జమ అయ్యే విధంగా చుడాలన్నారు అదేవిధంగా మిల్లుల వద్ద త్వరగా అన్లోడింగ్ చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయడంతో పాటు రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు రైతులు విక్రయించిన ధాన్యం సకాలంలో మిల్లులకు చేరేలా చర్యలు తీసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో మెట్ పెల్లి ఆర్డీవో నరసింహ రావు డిసిఎస్ఓ జితేందర్ రెడ్డి తహసీల్దార్ లు ఎంపిడివోలు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా బొడిగే శ్రీను పుట్టినరోజు వేడుకలు



**హనుమకొండ టౌన్, మే 27 (వుదయం ప్రతినిధి) :**

స్థానిక గ్రేటర్ ప్రెస్ క్లబ్ ప్రాంగణంలో మిత్రులు, సహచరుల సమక్షంలో ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు, టీవీ5 కెమెరామెన్ బొడిగ శీను పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయనకు శాల్వతో ఘన సత్కార కార్యక్రమం నిర్వహించబడింది. సమాజంలో తమ రంగంలో విశేష సేవలందించిన ఒక ముఖ్య వ్యక్తిని శాలువాతో సత్కరించి, కేక్ కట్ చేసి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు, స్థానిక ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు గోకారపు శ్యాం, సీనియర్ జర్నలిస్టు మఖ్దూమ్,, తిరుమల్, శోభన్ బాబు, వంశీ, రమేష్, నరసయ్య, శ్యామ్, స్వామి దాస్ ,రాంరాజ్ పాల్గొన్నారు.

## తాటి చెట్టు పైనుండి పడిన గీత కార్మికుడిని ప్రభుత్వం ఆదుకోవాలి



**పరకాల మే 27 (వుదయం ప్రతినిధి):**

హనుమకొండ జిల్లా పరకాల మండలం కామారెడ్డిపల్లి గ్రామానికి చెందిన బండి రమేష్(38) కల్లు గీత వృత్తిలో భాగంగా మంగళవారం సాయంత్రం తాటి చెట్టు ఎక్కుతున్న సమయంలో ఈదురు గాలులు రావడంతో ప్రమాదవశాత్తు తాటి చెట్టు పైనుండి పడి తీవ్రంగా గాయపడ్డాడు. ఈ ఘటనలో అతని కాలు విరిగినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. వెంటనే స్థానికులు అతడిని పరకాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా ప్రస్తుతం చికిత్స పొందుతున్నాడు.నిరుపేద కుటుంబానికి చెందిన గీత కార్మికుడు రమేష్‌కు ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా ప్రకటించి ఆదుకోవాలని గీత కార్మికులు కోరారు. కుటుంబ పోషణ మొత్తం రమేష్‌పైనే ఆధారపడి ఉందని, ప్రభుత్వం తక్షణ సహాయం అందించాలని విజ్ఞప్తి చేశారు.

## ఎల్లపూర్ లో రైల్వే బ్రిక్స్ కంపెనీ కార్మకుల ఆందోళన



**హసన్ పర్తి మే27 (వుదయం ప్రతినిధి):**

హనుమకొండ జిల్లా, హసన్ పర్తి మండలం ఎల్లపూర్ లో రైల్వే బ్రిక్స్ కంపెనీ కార్మికులు ఆందోళన చేపట్టారు. కంపెనీలో పనిచేస్తున్న 30 మంది కార్మికులను తొలగించారని ఆందోళన చేపట్టారు. స్థానికులైన తమను తొలగించి ఒరిస్సా రాష్ట్రం నుంచి వచ్చిన కార్మికులను విధుల్లో పెట్టుకుంటున్నారంటూ స్థానిక కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక కార్మికుల పై యాజమాన్య వైఖరి నశించాలంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. తక్షణమే యాజమాన్యం తొలగించిన స్థానిక కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళనలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. స్థానిక కార్మికులకు ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత 40 సంవత్సరాలుగా కంపెనీలో పని చేస్తున్నామని ..

. ఇప్పుడు స్థానిక కార్మికులను తొలగించి పక్క రాష్ట్రాల కార్మికులను పనిలో పెట్టుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో కార్మికులతో పాటు ప్రజా సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## వాటర్ బాటిల్లను పంపిణీ చేసిన గొట్టే పుల్లయ్య



**సుబేదారి, మే27 (వుదయం విలేఖరి)**

: వరంగల్ మహా నగర పాలక సంస్థ కాజీపేట 61వ డివిజన్ లో బుధవారం సామాజిక సేవవేత్త, బీఆర్ఎస్ నాయకులు గొట్టే పుల్లయ్య ఆధ్వర్యంలో కూలింగ్ వాటర్ బాటిళ్లు, ప్రశాంత్ నగర్ ప్రాంతంలో పంపిణీచేశారు. పుల్లయ్యమాట్లాడుతూ ఎండాకాలంలో నిరుపేద ప్రజలు వాటర్ బాటిళ్లు కొనుక్కొలేని పరిస్థితిలో ఉండి వేడి నీళ్ళు తాగడం వల్ల వివిధ అనారోగ్య బారిన పడుతున్నారు. ఈ విషయాన్ని తెలుసుకుని సుమారు25 వాటర్ బాటిళ్లు, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్మికులు, ప్యాసింజర్ ఆటో డ్రైవర్లు, ఫుట్ పాత్ పై ఎండలో ఉండి కూరగాయలు, జ్యూస్ పాయింట్ అమ్ముకుంటున్న వారికి పంపిణీ చేశామని తెలిపారు. సమ సమాజానికి సేవ చేయడమంటే పుల్లయ్యకు మానసిక సంతృప్తి ఇతని చేసే సేవలను చూసి ప్రజలు అబ్బుర పడుతున్నారు. రాబోయే రోజుల్లో ఒక ట్రస్ట్ ఏర్పాటు చేసి ఆర్థికంగా వెనుకబడిన పిల్లలకు స్కూల్ ఫీజులు, దుస్తులు, పెన్నులు, పుస్తకాలు ఇచ్చి ఆదుకుంటామని తెలిపారు.

## కార్పొరేట్‌కు దీటుగా 'కేజీబీవీ'లు

**-పదో తరగతిలో 98.47%, ఇంటర్‌లో 71.18% ఉత్తీర్ణతతో రికార్డు**
**-నీట్, జేఈఈ, క్లాట్ పరీక్షలకు ఉచిత శిక్షణ..**
**అడ్మిషన్లను సద్వినియోగం చేసుకోవాలి**
**జీఈసీఓ అరుంధతి**

**చండూరు- మర్రిగూడ,మే 27 (వుదయం):**

నల్గొండ జిల్లాలోని కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయాలు ప్రైవేట్ పాఠశాలలు, కార్పొరేట్ కాలేజీలకు దీటుగా రాణిస్తూ బాలికల విద్యాభివృద్ధికి పట్టుకొమ్మలుగా మారాయని జిల్లా జెండర్ ఇక్విటీ కోఆర్డినేటర్ అరుంధతి కొనియాడారు. కేజీబీవీలలో కేవలం సాధారణ విద్యే కాకుండా నీట్, జేఈఈ, క్లాట్ వంటి జాతీయ స్థాయి ప్రవేశ పరీక్షలకు ప్రత్యేక కోచింగ్‌లతో పాటు, ఉపాధి అవకాశాలు కల్పించే ప్రతిష్టాత్మక వృత్తి విద్యా వొకేషనల్ కోర్సులను కూడా విజయవంతంగా అందిస్తున్నామని ఆమె తెలిపారు.జిల్లాలోని మొత్తం 27 కస్తూరిభా గాంధీ బాలిక విద్యాలయాల్లో 24 విద్యాలయాలను ప్రభుత్వం ఇంటర్మీడియట్ వరకు అప్‌గ్రేడ్ చేసింది. వీటిలో ఎంపీసీ, బైపీసీ, సీఈసీ వంటి జనరల్ కోర్సులతో పాటు, ఎంపీహెచ్‌డబ్ల్యూ, ఎంఎల్‌టి, కంప్యూటర్ సైన్స్ వంటి వొకేషనల్ కోర్సులను విజయవంతంగా నిర్వహిస్తున్నారు. ఫలితాల్లో కేజీబీవీల అద్భుత ప్రగతిఇంటర్మీడియట్ లో జిల్లా వ్యాప్తంగా కేజీబీవీ విద్యార్థినులు 71.18 శాతం అద్భుత ఉత్తీర్ణత సాధించారు.పదో తరగతిలో జిల్లాలోని మొత్తం 27 కేజీబీవీలలో 16 విద్యాలయాలు 100 శాతం ఫలితాలను సాధించి రికార్డు సృష్టించాయి. జిల్లా వ్యాప్తంగా అన్ని కేజీబీవీల సగటు ఉత్తీర్ణత 98.47 శాతంగా నమోదైంది.

**సమిష్టి కృషి - నిరంతర పర్యవేక్షణ**

జిల్లా విద్యాధికారిభిక్షపతి, జీఈసీఓ అరుంధతిల నిరంతర పర్యవేక్షణ, మార్గదర్శకత్వమే ఈ అద్భుత విజయాలకు ప్రధాన కారణమని అధికారులు, ఉపాధ్యాయులు పేర్కొంటున్నారు. ఎంఈఓలు, ప్యానెల్ అధికారులు అందించిన సూచనలతో బోధన సిబ్బంది తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకుంటూ విద్యార్థినులను ప్రణాళికాబద్ధంగా తీర్చిదిద్దారు.

## అభివృద్ధితో గ్రామీణ స్థూల జాతీయోత్పత్తి పెరుగుతుంది

**నల్గొండ, మే 27(వుదయం):**

గ్రామాలు అభివృద్ధి చెందినప్పుడే గ్రామీణ స్థూల జాతీయోత్పత్తి పెరుగుతుందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ దాన కిషోర్ అన్నారు.బుధవారం నల్గొండ జిల్లా పర్యటనలో భాగంగా ఆయన చినకాపర్తి, నార్కెట్‌పల్లి గ్రామాల్లో అమలు చేస్తున్న ఉపాధి హామీ, జల్ సంచయ్ జన భాగిదారి తదితర పథకాల పనులను పరిశీలించారు. అనంతరం నల్గొండలోని ఎస్‌ఎల్‌బీసీ సమీపంలో నిర్మాణంలో ఉన్న ఇందిరా మహిళా శక్తి పెట్రోల్ పంపు, మహిళా సూపర్ బజార్ ప్రతిపాదిత స్థలాన్ని సందర్శించారు.తరువాత జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఎంపీడీవోలు, ఏపీవోలు, పంచాయతీరాజ్ అధికారులతో ఉపాధి హామీ, జల్ శక్తి అభియాన్, జల్ సంచయ్ జన భాగిదారి పథకాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా దాన కిషోర్ మాట్లాడుతూ నల్గొండ జిల్లా లక్షా 23 వేల పని దినాలు కల్పించి రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలవడం అభినందనీయమన్నారు. జిల్లాలో 17 ఎంపీడీవో పోస్టులు ఖాళీగా ఉన్నప్పటికీ లక్ష్య సాధనలో మంచి పురోగతి సాధించడం పంచాయతీరాజ్ విభాగం కృషికి నిదర్శనమని తెలిపారు. జిల్లాలో 941 గ్రామ సమాఖ్య భవనాలు, 14 ఫుడ్ స్టోరేజ్ గోదాముల నిర్మాణం చేపట్టడం ప్రశంసనీయమని పేర్కొన్నారు. గ్రామ సమాఖ్య భవనాల నిర్మాణాలను నవంబర్‌లోపు పూర్తి చేయాలని సూచించారు.

గ్రామాల అభివృద్ధికి ఎంపీడీవోలు, గ్రామ కార్యదర్శులు, జిల్లా పరిషత్ సీఈఓ, డీఆర్‌డీఓ, పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు సమిష్టిగా పనిచేయాలని సూచించారు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ఆర్గానిక్ వ్యవసాయానికి డిమాండ్ పెరుగుతోందని, స్వయం సహాయక మహిళా సంఘాలు ఆర్గానిక్ వ్యవసాయం వైపు దృష్టి సారించాలని అన్నారు.ఊటకుంటల నిర్మాణం, ఉద్యాన పంటలు, డైరీ, కూరగాయల సాగు ద్వారా గ్రామీణ ప్రాంత ప్రజలకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని తెలిపారు. గ్రామాల్లో ఉన్న బంజరు, బీడు భూములను సాగులోకి తీసుకురావడం ద్వారా గ్రామీణాభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణాభివృద్ధికి బడ్జెట్‌లో రూ.34 వేల కోట్లు కేటాయించిందని, 8000 గ్రామ సమాఖ్య భవనాల నిర్మాణానికి ముఖ్యమంత్రి ఇటీవల వర్చువల్‌గా శంకుస్థాపన చేశారని తెలిపారు. గ్రామపంచాయతీ ఉద్యోగులకు ప్రతి నెల ఒకటో తేదీన జీతాలు చెల్లించడం, గ్రామాల్లో వసూలు చేసిన పన్నులను తిరిగి గ్రామాలకే కేటాయించడం వంటి చర్యలు గ్రామాభివృద్ధికి దోహదపడతాయని చెప్పారు.రాష్ట్రవ్యాప్తంగా స్వయం సహాయక మహిళా సంఘాలు 8029 ధాన్యం కొనుగోలు కేంద్రాలు నిర్వహిస్తున్నాయని, భవిష్యత్తులో మహిళా సంఘాలతో రైస్ మిల్లులు ఏర్పాటు చేయించే ఆలోచనలో ప్రభుత్వం ఉందన్నారు. పంచాయతీరాజ్ విభాగంలో పెండింగ్‌లో ఉన్న రూ.300 కోట్లను త్వరలో విడుదల చేయనున్నట్లు తెలిపారు.జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ మాట్లాడుతూ జిల్లాలో ఉపాధి హామీ, జల్ సంచయ్ జన భాగిదారి, మహిళా శక్తి పెట్రోల్ పంపులు, సోలార్ ప్రాజెక్టులు, ఆర్టీసీ బస్సుల నిర్వహణ వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు వివరించారు.

ఈ సమావేశంలో పంచాయతీరాజ్ శాఖ స్పెషల్ కమిషనర్ లక్ష్మి, జాయింట్ కమిషనర్ నరసింహులు, డీఆర్‌డీఓ శేఖర్ రెడ్డి, జెడ్పీసీఈఓ ప్రేమ్ కరణ్ రెడ్డి, ఎంపీడీవోలు, ఏపీవోలు తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీ యూనివర్సిటీలో ఔట్సోర్సింగ్ ఉద్యోగుల నియామాకాల్లోఏజెన్సీల ఎంపిక ప్రక్రియలో అక్రమాలు



**నల్లగొండ, మే 27(వుదయం):**

నల్లగొండ జిల్లాలోని మహాత్మా గాంధీ యూనివర్సిటీలో ఔట్సోర్సింగ్ ఉద్యోగుల నియామకానికి సంబంధించిన ఏజెన్సీల ఎంపిక ప్రక్రియలో అక్రమాలు జరిగాయని ఆరోపిస్తూ బీసీ విద్యార్థి సంఘం, ఎమ్మార్పీఎస్ నాయకులు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడి జీడయ్య యాదవ్ మాట్లాడుతూ, యూనివర్సిటీ రూపొందించిన టెండర్ దరఖాస్తులోని 19వ నిబంధన ప్రకారం ప్రతి 100 ఔట్సోర్సింగ్ పోస్టులకు ఒక ఏజెన్సీని ఎంపిక చేయాలని, 100 పోస్టులు దాటితే రెండవ ఏజెన్సీని, 200 పోస్టులు దాటితే మూడవ ఏజెన్సీని ఎంపిక చేయాల్సి ఉంటుందని తెలిపారు. అయితే ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా సుమారు 215 పోస్టులను ఒకే ఒక్క ఏజెన్సీ అయిన భార్గవి గ్రాఫిక్స్‌కు అప్పగించడం వెనుక ఉన్న కారణాలను ప్రజలకు వెల్లడించాలని డిమాండ్ చేశారు.

భార్గవి గ్రాఫిక్స్ సంస్థ ఔట్సోర్సింగ్ ఉద్యోగాల కోసం నోటిఫికేషన్ విడుదల చేసినప్పటికీ, దరఖాస్తు చేసుకున్న ప్రతి అభ్యర్థికి సమాచారం ఇవ్వకుండా కొంతమందికే పరీక్ష నిర్వహించి, ఎంపిక చేసిన వారికే నియామక పత్రాలు అందజేస్తోందని ఆరోపించారు. ఈ అంశాన్ని ప్రశ్నించిన విద్యార్థి సంఘ నాయకులపై అక్రమ కేసులు నమోదు చేసి వేధింపులకు గురి చేయడం తగదన్నారు.

తక్షణమే యూనివర్సిటీలో 19వ నిబంధన ప్రకారం 100 పోస్టులకు ఒక ఏజెన్సీ చొప్పున మూడు ఏజెన్సీలకు ఔట్సోర్సింగ్ ఉద్యోగుల ఎంపిక బాధ్యతలు అప్పగించాలని డిమాండ్ చేశారు. అలాగే ఇటీవల నిర్వహించిన నియామక ప్రక్రియను పూర్తిగా రద్దు చేసి, తిరిగి నోటిఫికేషన్ విడుదల చేసి మెరిట్ ఆధారంగా నిరుద్యోగులకు న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్‌ను కోరినట్లు తెలిపారు. దీనిపై కలెక్టర్ సానుకూలంగా స్పందించినట్లు వెల్లడించారు .ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సందాల శంబయ్య మాదిగ, జిల్లా నాయకులు కోట ప్రసాద్ మాదిగ, బీసీ సంఘం నాయకులు రాజేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## మోడీ పాలనలో భారంగా పేద మధ్య తరగతి ప్రజల బ్రతుకులు

**సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ.**


**సత్తుపల్లి మే 27 ( వుదయం ప్రతినిధి )**




దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దేశ జనాభాలో 80 శాతం గా ఉన్న పేదలు మధ్యతర గతి ప్రజల యొక్క జీవితాలు వెళ్ళటం భారంగా మారిందని సామాన్య ప్రజలకు అందుబాటులో లేకుండా ధరలు పెరిగిపోతున్నాయని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ విమర్శించారు సత్తుపల్లి మండలం రామానగరంలో జరిగిన జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక డీజిల్ పెట్రోల్ గ్యాస్ ధరలతో పాటు నిత్యవసర సరుకుల ధరలు రోజురోజుకు పెరిగి ఆకాశం అంటుతున్నాయని సామాన్య మధ్యతరగతి ప్రజల జీవితాలు అల్లకోలాలంగా మారాయని దండు విమర్శించారు జీఎస్టీ పేరుతో పేదలపై భారాల మీద భారాలు వేస్తూ దేశ సంపదను కార్పొరేట్ సంస్థలకు కట్టబెడుతూ దేశాన్ని దేశ సంపదను దళారుల పాలు చేస్తున్నారని విమర్శించారు దేశం కోసం ధర్మం కోసం అంటూ దేశభక్తి నటిస్తూ దేశ ప్రజలపై కపట ప్రేమను వలకబోస్తూ దేశంలో రోజురోజుకు పెరిగిపోతుంది నిరుద్యోగం పెన్ సవాల్గా మారిందని యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేక ఆందోళనతో జీవిస్తున్నారని ఒకవైపు రైతులు పంటలో గిట్టుబాటు ధర లేక పెరుగుతున్న ఎరువుల ధరతో ఆందోళన చెందుతున్నారని మరోపక్క వ్యవసాయ కూలీలు ఉపాధి కూలీలు బతుకుల అస్తవ్యస్తంగా మారాయని కార్మిక వర్గం మొత్తం ఆందోళనతో జీవిస్తున్నారని మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ దేశ సంపదను పేదలు సామాన్యులు గాక కార్పొరేట్ కంపెనీలకు పంచడానికి ఎక్కువ ఆసక్తి చూపుతున్నారని మోడీ మోడీ విధానాల పట్ల ప్రజలుఅప్రమత్తంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు ఈ సమావేశంలో పాలకుర్తి వీరయ్యదండు జగన్ వెంకటేశ్వరరావు సత్యనారాయణ సాయి కొండయ్య రవీంద్ర షడ్రక్కు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు

## సాగు గుండెపై 'పిడుగు'.. కౌలు రైతుకు కన్నీటి మిగులు!

**చండూరు, మే 27 (వుదయం):**



ఆరుగాలం శ్రమించి, కౌలు భూమినే నమ్ముకుని బతుకులీడుస్తున్న ఆ పేద రైతు గుండెపై పిడుగు పడింది. సాగు బండిని నడిపించేందుకు అప్పు చేసి తెచ్చుకున్న ఎద్దు కాస్తా.. ప్రకృతి కన్నెర్రకు బలవడంతో ఆ కుటుంబం రోడ్డున పడింది. మంగళవారం అర్ధరాత్రి చండూరు మండల పరిధిలోని తాస్కానీగూడెం గ్రామంలో చోటుచేసుకున్న ఈ ఘటన స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది.గ్రామానికి చెందిన పగిళ్ల శేఖర్ అనే నిరుపేద రైతుకు సొంత భూమి లేదు. కౌలుకు తీసుకుని వ్యవసాయం చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఈ క్రమంలోనే రాబోయే సాగు సీజన్ కోసం రూ.1.60 లక్షల భారీ మొత్తాన్ని అప్పుగా తెచ్చి రెండు ఎద్దులను కొనుగోలు చేశాడు. అయితే, మంగళవారం అర్ధరాత్రి ఒక్కసారిగా వాతావరణం మారిపోయి గాలిదుమారం, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడింది. ఈ సమయంలో ఒక్కసారిగా పిడుగు పడటంతో రెండు ఎద్దులలో సుమారు రూ.80 వేల విలువైన ఒక ఎద్దు అక్కడికక్కడే ప్రాణాలు విడిచింది.తెచ్చిన అప్పు ఇంకా తీరకముందే, చేతికొచ్చిన ఆసరా పిడుగుపాటుకు గురి కావడంతో ఆ కుటుంబం దిక్కుతోచని స్థితిలో పడిపోయింది. రెక్కాడితే గాని డొక్కాడని తమ పరిస్థితిని చూసి ప్రభుత్వం, దాతలు మానవత్వంతో స్పందించి, ఆర్థికంగా ఆదుకోవాలని బాధితుడు శేఖర్ కుటుంబం కన్నీళ్లతో వేడుకుంటోంది.

## ఫోటోగ్రాఫర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా వి.హనుమంతరావు

**ర్యాపేట వుదయం ప్రతినిధి మే: 27**

ఫోటోగ్రాఫర్లు, వీడియోగ్రాఫర్లు, వారి కుటుంబాల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వి.హనుమంతరావు అన్నారు. సోమవారం రవీంద్రభారతిలో ఫోటోటెక్ పరివార్ ఇండియా నెట్‌వర్క్ సంస్థ ఆధ్వర్యంలో ఫోటోగ్రాఫర్ల కోసం రూపొందించిన "సురక్ష పరివార్ ఫ్యామిలీ హెల్త్ కార్డు" మరియు యాప్ ఆవిష్కరణ సభ నిర్వహించారు.ఈ సందర్భంగా వి.హనుమంతరావు మాట్లాడుతూ, వేలాది మంది ఫోటోగ్రాఫరు, వీడియో



గ్రాఫర్ల కుటుంబాల ఆరోగ్య భద్రత కోసం ఫ్యామిలీ హెల్త్ కార్డు తీసుకు రావడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీ బలరాం నాయక్, లోక్‌సత్తా అధినేత జయప్రకాశ్ నారాయణ, కల్లుగీత కార్పొరేషన్ మాజీ చైర్మన్ పల్లె రవికుమార్ గౌడ్, సంస్థ అధ్యక్షుడు అభిమన్యురెడ్డి, సురక్ష పరివార్ చైర్మన్ రాపర్తి శ్రీనివాస్ గౌడ్, బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, ఎడిట్ పాయింట్ అధినేత రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## 50 వారాలు పూర్తి చేసుకున్న హనుమాన్ ఛాలీసా పారాయణ యజ్ఞం

**చర్ల మే 27.05.వుదయం ప్రతినిధి**



చర్ల మండల ధర జాగరణ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న హనుమాన్ ఛాలీసా పారాయణం 50 వారాలు పూర్తి చేసుకోవడం జరిగింది. ఈ మహా యజ్ఞం చేయడానికి ఆధ్యుడు ఆర్. కొత్తగూడెం గ్రామానికి చెందిన కూరపాటి. వీర్రాజు సారపాక గ్రామానికి చెందిన సుబ్రమణ్యం, సూర్యకుమారి ల సహకారంతో మొట్టమొదటిగా డాక్టర్ రంగా ఇంటి వద్ద ప్రారంభించిన హనుమాన్ ఛాలీసా పారాయణం దినదిన ప్రవర్ధమానంగా 50వారాలు పూర్తి కావడానికి ధర్మ జాగరణ సమితి కృషి, పట్టుదల దైవంపై వారికి ఉన్న మక్కువ అని చెప్పవచ్చు. హనుమాన్ ఛాలీసా చాలా గొప్ప శక్తివంతమైన స్తోత్రం, కలియుగంలో ఆంజనేయ స్వామి ని స్మరించుకోవడం వల్ల సకల పాపాలు పోతాయని భక్తుల నమ్మకం. ముఖ్యంగా హనుమాన్ ఛాలీసా పారాయణం మంగళవారం, శనివారం చెయ్యడం వల్ల రెంటిపు ఫలితాలు ఉంటాయని, గ్రహ బాధలు తొలగిపోతాయని భక్తుల విశ్వాసం. హనుమాన్ ఛాలీసా పారాయణం వల్ల గుండెధైర్యం పెరుగుతుంది, మనోభలం కలుగుతుంది, మానసిక ప్రశాంతత, వత్తిడిని తట్టుకునే శక్తి లభిస్తుందని భక్తుల ప్రగాఢ విశ్వాసం.ధర్మ జాగరణ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న హనుమాన్ ఛాలీసా పారాయణాలు సనాతన ధర్మాన్ని రక్షించడానికి ఎంతగానో ఉపయోగపడేందుకు సహకరిస్తాయి. మారుమూల ప్రాంతాల్లో, దేవాలయాల్లో కూడా పారాయణం చెయ్యడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపిన కమిటీ సభ్యులు. ఈ కార్యక్రమంలో తాళ్లూరి వరలక్ష్మి,, శేశెట్టి. మంజుల, దొడ్డి. కల్పన, బొజ్జా. రాధిక, పాశికంటి. శ్రీదేవి, బత్తుల. రామతులసి,దొంతు. పద్మావతి,గుత్తుల. కుమారి, మీసాల. సరస్వతి తదితరులు పాల్గొన్నారు

## దేశ నిర్మాణంలో నెహ్రూ సేవలు అమోఘం రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి

**సూర్యాపేట వుదయం ప్రతినిధి మే: 27**



భారతదేశ తొలి ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ దేశ నిర్మాణంలో చేసిన సేవలు చిరస్మరణీయమని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి అన్నారు.బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 22వ వార్డు చౌరస్తాలో నెహ్రూ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్వాతంత్ర్యం అనంతరం దేశాభివృద్ధికి నెహ్రూ బలమైన పునాదులు వేశారన్నారు. పరిశ్రమలు, విద్యాసంస్థలు, ప్రజాస్వామ్య వ్యవస్థలను బలోపేతం చేయడంలో ఆయన పాత్ర విశేషమని కొనియాడారు. శాస్త్రీయ దృక్పథంతో దేశాన్ని అభివృద్ధి దిశగా నడిపించిన మహానేత నెహ్రూ అని పేర్కొన్నారు. ఐటీలు, పరిశోధనా సంస్థలను స్థాపించి యువతకు కొత్త అవకాశాలు కల్పించారని, నేడు భారత్ ప్రపంచస్థాయిలో ఎదగడానికి ఆయన దూరదృష్టే కారణమని అన్నారు. దేశం కోసం కాంగ్రెస్ పార్టీ, నెహ్రూ కుటుంబం చేసిన త్యాగాలను ప్రజలు ఎప్పటికీ మర్చిపోరని తెలిపారు. నెహ్రూ ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకుని దేశాభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డీసీ అధ్యక్షుడు గుడిపాటి నరసయ్య, పీసీ ప్రధాన కార్యదర్శి చకీలం రాజేశ్వరావు, మున్సిపల్ చైర్మన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మాధి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంజద్ ఆలీ, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరి కుంట్ల వేణుగోపాల్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## విబిజీ రాంజీ పథకాన్ని రద్దు చేయాలి

**నల్లగొండ,మే27(వుదయం):**




పట్టణ ప్రాంతాల్లో ఉపాధి హామీ అమలు చేయాలిపట్టణ మహాసభలో నారీ ఐలయ్య డిమాండ్కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన విబిజీ రాంజీ పథకాన్ని రద్దు చేసి, గ్రామీణ పేదలకు ఉపయోగపడుతున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యథావిధిగా కొనసాగించాలని నారీ ఐలయ్య డిమాండ్ చేశారు.బుధవారం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నల్గొండ పట్టణ మహాసభ సుందరయ్య భవన్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన నారీ ఐలయ్య మాట్లాడుతూ, వామపక్ష పార్టీల పోరాటాల ఫలితంగా ఏర్పడిన ఉపాధి హామీ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందని విమర్శించారు. విబిజీ రాంజీ పథకాన్ని రద్దు చేసి, ఉపాధి హామీ చట్టాన్ని యథాతథంగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. పట్టణ ప్రాంతాల్లో కూడా ఉపాధి హామీ పథకాన్ని అమలు చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద భూమిలేని పేదలకు అందిస్తున్న రూ.12 వేల ఆర్థిక సహాయాన్ని పట్టణ పేదలకు కూడా వర్తింపజేయాలని అన్నారు.గ్రామీణ ప్రాంతాల నుండి ఉపాధి కోసం పట్టణాలకు వలస వచ్చిన నిరుపేదలకు 120 గజాల ఇంటి స్థలం కేటాయించి, ఇంటి నిర్మాణానికి రూ.10 లక్షల ఆర్థిక సహాయం అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. అర్హులైన పేదలందరికీ పెన్షన్లు మంజూరు చేయాలని, ఒంటరి మహిళలకు అంత్యోదయ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మికులు ప్రమాదవశాత్తు మరణిస్తే వారి కుటుంబాలకు రూ.25 లక్షల పరిహారం అందించాలని కోరారు .ఈ సందర్భంగా జరిగిన మహాసభలో నూతన పట్టణ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సమావేశంలో దండెంపల్లి సత్తయ్య, దండెంపల్లి సరోజ, ఆకిటి లింగమ్మ పాల్గొని మాట్లాడుతూ, కేంద్రరాష్ట్ర ప్రభుత్వాల కార్మిక, రైతు వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. నూతన పట్టణ కమిటీఅధ్యక్షులు : రుద్రాక్ష యాదయ్యఉపాధ్యక్షులు : గౌరీదేవి మధుసూదన్, తెలకలపల్లి శ్రీనుకార్యదర్శి : దండెంపల్లి సరోజసహాయ కార్యదర్శులు : రుద్రాక్షి రామచంద్రు, గోగుల నర్సమ్మమరో 9 మంది కార్యవర్గ సభ్యులను కూడా ఎన్నుకున్నారు.

ఈ కార్యక్రమంలో గౌరీదేవి మధుసూదన్, తెలకలపల్లి శ్రీను, గోగుల నర్సమ్మ, పనస చంద్రయ్య, మొగిలిపాలెం ఇందిరా, కదారి నరసింహ, రుద్రాక్ష శేఖర్, సిరిశాల గిరికుమార్, ప్రసాద్, యాదయ్య, పద్మ, పెద్ద యేసయ్య, పార్వతమ్మ, లింగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## 1950 నాటి రాష్ట్రపతి ఉత్తర్వులు వెంటనే రద్దు చేయాలి

**దళిత క్రైస్తవులకు న్యాయం జరగాలంటే రంగనాథ్ మిశ్రా కమిషన్ అమలు చేయాలి**

**సూర్యాపేట వుదయం ప్రతినిధి మే: 27**



దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా, రాజ్యాంగ హక్కులు కల్పించాలని తెలంగాణ రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ వెల్ఫేర్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. మే 27 బుధవారం తిరుమలగిరి మున్సిపాలిటీ పట్టణ కేంద్రం ఎక్స్ రోడ్డులో అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిషప్ దుర్గం ప్రభాకర్ మాట్లాడుతూ, దళిత క్రైస్తవులు విద్య, వైద్య, సామాజిక, సాంస్కృతిక, ఆర్థిక రంగాల్లో తీవ్ర వివక్ష ఎదుర్కొంటున్నారన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కుగా వారికి ఎస్సీ హోదా తక్షణమే ఇవ్వాలని కోరారు.గతంలో భారత ప్రభుత్వం మాజీ ప్రధాన న్యాయమూర్తి రంగనాథ్ మిశ్రా అధ్యక్షతన జాతీయ కమిషన్‌ను ఏర్పాటు చేసిందని, ఆ కమిషన్ 2007లో దళిత క్రైస్తవులు వివక్షను ఎదుర్కొంటున్నారని నివేదిక సమర్పించిందని గుర్తు చేశారు. ఆ నివేదికను వెంటనే అమలు చేయాలని, 1950 నాటి రాష్ట్రపతి ఉత్తర్వులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బ్రదర్ ఇరుగు సంసోన్, బిషప్ ముల్లంగి జాకబ్ రాజు, బ్రదర్ జాటోత్ డేవిడ్ నాయక్, దారావత్ రవీందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ 62 వ వర్ధంతిలో పాల్గొన్న:ఉప ముఖ్యమంత్రి భట్టి, ఎమ్మెల్యే మట్టా




**సత్తుపల్లి 27 ( వుదయం ప్రతినిధి )**

ఖమ్మం జిల్లా ఖమ్మం డీసీసీ కార్యాలయం లో బుధవారం మాజీ ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ 62 వ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టీ విక్రమార్క ఖమ్మం జిల్లా డీసీసీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ మరియు సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్మట్టా రాగమయి దయానంద్ ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా శాసనసభ్యులు, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోళ్లు మరింత వేగవంతం చేయాలి...

**24గంటల వ్యవధిలోనే రైతుల ఖాతాల్లో ధాన్యం చెల్లింపులు...**
**తడిసిన ప్రతి ధాన్యం గింజ కొనుగోలు చేస్తాం...**
**రానున్న 3-5 రోజుల్లో ధాన్యం కొనుగోళ్లు 100 శాతం పూర్తి చేయాలి...**
**పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి**




జగిత్యాల మే 27 (వుదయం ప్రతినిధి) ధాన్యం కొనుగోళ్లపై రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో జగిత్యాల కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ పాల్గొన్నారు ఈ సందర్భంగా రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే 3-4 రోజుల్లో ధాన్యం కొనుగోళ్లు 100 శాతం పూర్తయ్యేలా జిల్లా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు రాష్ట్రంలో కొన్ని జిల్లాల్లో అకాల వర్షం పడినందున జిల్లా కలెక్టర్లు కొనుగోలు కేంద్రాలను క్షేత్ర స్థాయిలో పరిశీలించి తడిసిన ప్రతి ధాన్యం గింజ కొనుగోలు చేస్తామని రైతులకు తెలియజేయాలన్నారు తేదీ 28 5 2026 గురువారం బక్రీద్ పండగ ఉన్నందున డ్రైవర్లు అందుబాటులో లేకుంటే స్థానిక డ్రైవర్లను ఉపయోగించుకోవాలన్నారు అదేవిధంగా ఇసుక రవాణా సిమెంట్ కొరకు ఉపయోగించే లారీలను వరి ధాన్యం కొనుగోళ్ల కొరకు తప్పనిసరిగా ఉపయిగించాలని ఆదేశించారు స్థానికంగా ఉండే హమాలీలు రవాణా సమస్యల పరిష్కారానికి జిల్లా ఇంచార్జి మంత్రులు ప్రజాప్రతినిధులు అధికారులు సమన్వయంతో అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు అకాల వర్షాలకు రైతులు భయపడుతున్న నేపథ్యంలో మొత్తం వరి ధాన్యం కొనుగోళ్లు పూర్తయ్యే వరకు జిల్లా కలెక్టర్లు పూర్తి స్థాయిలో ధాన్యం కొనుగోళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు కొనుగోలు కేంద్రాల నిర్వహకులు డాటా ఎంట్రీ చేసిన కొన్ని గంటల్లోనే డబ్బులు రైతుల ఖాతాలో జమవుతాయన్నారు తేదీ 28 5 2026 గురువారం బక్రీద్ పండగ రోజున కూడా రైతుల ఖాతాల్లో అవుతున్నాయని ఈ సందర్భంగా తెలిపారు దేశంలోనే కని విని ఎరుగని రీతిలో వరి ధాన్యం దిగుబడి రాష్ట్రంలో అయిందని తెలిపారు రైతుల పక్షపాత ప్రభుత్వం రైతులకు మేలు చేసే ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని ఈ సందర్భంగా అన్నారు హమాలీ గోదాములు రవాణా సమస్యలు ఉంటే సివిల్ సప్లై శాఖ పూర్తి సహకారం అందిస్తుందన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణ రావు ల ఆదేశాల మేరకు రానున్న 3-4 రోజుల్లో జిల్లాలోని వరి ధాన్యం కొనుగోళ్ళను పూర్తి స్థాయిలో పూర్తి చేస్తామని తెలిపారు జిల్లాల్లో 441 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని కొనుగోలు చేసిన వరి ధాన్యాన్ని 96 రైస్ మిల్లులకు తరలిస్తున్నామని 4.04 లక్షల మెట్రిక్ టన్నులు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చిందని తెలిపారు ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)బిఎస్ లత ఆర్డీవోలు జిల్లా స్థాయి సంబంధిత అధికారులు కలెక్టరేట్ ఏవో తదితరులు పాల్గొన్నారు

# తడిసిన ధాన్యాన్ని వెంటనే తూకం వేయాలి...

**రైతులకు ఇబ్బందులు లేకుండా కొనుగోలు సజావుగా సాగేలా చూడాలి...**
**కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు**

మెట్ పల్లి మే 27 (వుదయం విలేఖరి) తడిచిన ధాన్యాన్ని వెంటనే తూకం వేసి రైస్ మిల్లులకు తరలించాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు బుధవారం మెట్పల్లి పట్టణ వ్యవసాయ మార్కెట్ యార్డును సందర్శించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ధాన్యాన్ని వెంటనే తూకం వేసి రైస్ మిల్లులకు తరలించాలని కోరారు దీంతో పాటు గన్ని సంచులు వెంటనే సరఫరా చేసి మొక్కజొన్న ను వెంటనే గోదాంలకు తరలించాలని అధికారులను కోరారు ఈ కార్యక్రమంలో కోరుట్ల వ్యవసాయ



మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వెంకటరెడ్డి జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు నాయిని సురేష్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అల్లూరి మహేందర్ రెడ్డి కోరుట్ల నియోజకవర్గ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు

# టీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర సెక్రటరీ గా కొండ్లెపు అర్జున్ నియామకం...

కోరుట్ల మే 27 (వుదయం ప్రతినిధి) టీపీసీసీ ఎస్సీ డిపార్ట్మెంట్ రాష్ట్ర సెక్రటరీ గా కోరుట్ల పట్టణానికి చెందిన కొండ్లెపు అర్జున్ మోచి ని నియామిస్తూ రాష్ట్ర పీసీసీ ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఉత్తర్వులు జారీ చేశారు ఈ మేరకు మంగళవారం డిల్లీలో ఇందిరా భవన్ లో జరిగిన సమావేశంలో ఏఐసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ రాజేందర్ పాల్ గౌతం నియామక పత్రాలను విడుదల చేశారు ఈ సందర్భంగా కొండ్లెపు అర్జున్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చరిత్ర లో ఎస్సీ ఉపకులాలను గుర్తిస్తూ నన్ను రాష్ట్ర సెక్రటరీ గా నియమించడం చరిత్రత్మాకమని అన్నారు టీపీసీసీ ఎస్సీ డిపార్ట్మెంట్ బలోపేతం కోసం కృషి చేస్తునే కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ పటిష్టతకు పాటుపడతానని పేర్కొన్నారు తన నియామకానికి సహకరించిన పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ పీసీసీ ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ 57 ఎం బి ఎస్ సి కులాల



హక్కుల పోరాట సమితి జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు బైరి వెంకటేశం లకు కృతజ్ఞతలు తెలిపారు

# జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ...

**జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్**
**ప్రజలకు అందుబాటులోకి ఉంటూ సమర్థవంతమైన సేవలు అందించాలి...**



జగిత్యాల మే 27 (వుదయం ప్రతినిధి) జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ తో పాటు పోలీస్ స్టేషన్ల పని తీరును మరింత మెరుగుపరిచే దిశగా జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ బుధవారం జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిధిలో నమోదైన కేసుల వివరాలు పెండింగ్ కేసుల దర్యాప్తు పురోగతి స్టేషన్ రికార్డుల నిర్వహణ సిబ్బంది హాజరు వివరాలు బీట్ వ్యవస్థ అమలు రౌడీషీటర్లు నేరస్తులపై నిఘా అంశాలను సమీక్షించారు అలాగే స్టేషన్ పరిసరాల పరిశుభ్రత ప్రజలకు అందిస్తున్న సేవలపై ఎస్పీ ప్రత్యేకంగా ఆరా తీశారు అనంతరం ఎస్పి మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించాలని పోలీస్ స్టేషన్ పరిధిలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాలన్నారు అధికారులు సిబ్బంది అందరూ విధులు సక్రమంగా నిర్వహించడం ద్వారానే శాంతిభద్రతలు అదుపులో ఉంటాయని సూచించారు సిబ్బంది తమకు కేటాయించిన గ్రామాల పూర్తి సమాచారం సిబ్బంది అందరి దగ్గర ఉండాలని గ్రామాల్లో ఎలాంటి సంఘటనలు జరిగినా పై అధికారులకు తక్షణమే తెలియజేయాలని సూచించారు రాత్రి వేళల్లో పెట్రోలింగ్ ను మరింత ముమ్మరం చేసి చోరీలు గంజాయి అక్రమ రవాణా అసాంఘిక కార్యకలాపాలపై కఠిన నిఘా కొనసాగించాలని సూచించారు ముఖ్యంగా యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు ఈ తనిఖీ డీఎస్పీ పురుషోత్తం రెడ్డి రూరల్ ఎస్ఐ ఉమా సాగర్ సిబ్బంది పాల్గొన్నారు

# చలిగల్‌లో ఏర్పాటు చేయనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్...

**కేంద్రీయ విద్యాలయం కొరకు స్థల పరిశీలన...**
**జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్**



జగిత్యాల మే 27 (వుదయం ప్రతినిధి) చలిగల్‌లో ఏర్పాటు చేయనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ కేంద్రీయ విద్యాలయం స్థలాన్ని సంబంధిత అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ పరిశీలించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం యంగ్ ఇంటిగ్రేటెడ్ స్కూల్ కేంద్రీయ విద్యాలయం నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు ఈ మేరకు బుధవారం స్థల పరిశీలన చేయడం జరిగిందని చేపట్టనున్న పాఠశాల నిర్మాణానికి అవసరమైన అన్ని సదుపాయాలను సమగ్రంగా ప్రణాళికాబద్ధంగా అమలు చేయనున్నట్లు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీవో మధు సూదన్ జగిత్యాల రూరల్ తహసీల్దార్ హకిమ్ సంబంధిత శాఖల అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రం సందర్శన...

**రైతులకు ఇలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు త్వరగా పూర్తి చేయాలి...**
**కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు**

కోరుట్ల మే 27 (వుదయం ప్రతినిధి) కోరుట్ల మున్సిపాలిటీలో విలీన గ్రామమైన ఏకిన్ పూర్ లో గల వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి తో కలిసి కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు రైతులతో కలిసి మాట్లాడారు అనంతరం రైస్ మిల్లలతో లారీ ఓనర్లతో మాట్లాడి సరైన సమయంలో ధాన్యం తూకం వేయాలని తూకం వేసిన ధాన్యాన్ని వెంటనే రైస్ మిల్లులకు తరలించాలని అకాల వర్షానికి ధాన్యం పడితే అలాంటి ధాన్యాన్ని వెంటనే తూకం వేసి రైస్ మిల్లులకు తరలించాలని అధికారులకు



టెలిఫోన్ ద్వారా కోరారు రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మిల్లులకు వచ్చిన ధాన్యాన్ని త్వరితగతిన ధాన్యాన్ని అన్లోడ్ చేసి వాహనాలను పంపించాలన్నారు ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు తో పాటు కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి స్థానిక కౌన్సిలర్ మేడిపల్లి శిరీష శేఖర్ రెడ్డి కోరుట్ల నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి రైతులు లక్ష్మణ్ శ్రీధర్ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు

# జవహర్ లాల్ నెహ్రూ వర్ధంతి వేడుకలు...

**సూర్యచంద్రులు ఉన్నంతవరకు నెహ్రూ కీర్తి నిలిచి ఉంటుంది...**
**కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు**



కోరుట్ల మే 27 (వుదయం ప్రతినిధి) భారతదేశ తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ వర్ధంతిని ప్రతి ఏటా మే 27న నిర్వహిస్తారు ఆయన 1964 మే 27న మరణించారు ప్రాథమిక భారతదేశ నిర్మాణానికి శాస్త్రీయ దృక్పథానికి అలినోద్యమానికి ఆయన ఎనలేని సేవలు అందించారని కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జవహర్ లాల్ నెహ్రూ తేదీ 27 మే 1964 ఆయన మృతి చెందారని ప్రతి ఏటా మే 27న దేశవ్యాప్తంగా ఆయన స్మారక స్థలమైన శాంతివాన్ న్యూఢిల్లీ వద్ద ప్రముఖులు నివాళులు అర్పిస్తారు అన్నారు దేశానికి ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకుంటూ ప్రధానమంత్రి ఇతర రాజకీయ ప్రముఖులు నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటిస్తారని రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ కాంగ్రెస్ పార్టీ కార్యాలయాల్లో వర్ధంతి కార్యక్రమాలు నిర్వహిస్తారన్నారు జవహర్లాల్ నెహ్రూ ఉత్తర ప్రదేశ్ అలహాబాద్ లో 1889 నవంబర్ 14న జన్మించారని ఆగస్టు 17 1947 నుండి మే 27 1964 వరకు భారతదేశానికి సుదీర్ఘకాలం పాటు తొలి ప్రధానిగా ఆయన పనిచేశారని పిల్లలంటే ఆయనకు ఎంతో ఇష్టమని అందుకే ఆయన పుట్టినరోజున బాలల దినోత్సవం గా జరుపుకుంటారన్నారు నవభారత నిర్మాత స్వాతంత్ర సమరయోధులు భారతదేశ మొట్టమొదటి ప్రధాని భారతరత్న జవహర్లాల్ నెహ్రూ కీర్తి ప్రతిష్టలు సూర్యచంద్రులు ఉన్నంతవరకు నిలిచి ఉంటాయని కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు పండిత్ జవహర్లాల్ నెహ్రూ వర్ధంతి సందర్భంగా కోరుట్ల పట్టణంలో గల జువ్వాడి కృష్ణారావు స్వగృహం జువ్వాడి భవన్లో నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు దేశానికి స్వాతంత్రం వచ్చిన తొలి రోజుల్లో దేశం మొత్తాన్ని డ్యూటీ చేసి దేశ సంపదనంతా విదేశీయులు ఆంగ్లేయులు దోచుకెళ్లారని ఆ సందర్భంగా దేశ పరిపాలన మగ్గాలు చేపట్టి పండి జవహర్లాల్ నెహ్రూ తన దూర దృష్టితో దార్శనికతతో దేశ అభివృద్ధికి బాటలు వేశారని కొనియాడారు ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు తో పాటు కోరుట్ల మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పన్నాల అంజిరెడ్డి యూత్ కాంగ్రెస్ కోరుట్ల నియోజకవర్గ మాజీ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఎంఏ నయీం కౌన్సిలర్ శోగ్రాభి నాయకులు నజ్జు ఏఆర్ అక్బర్ ఎంబేరి సత్యనారాయణ చెట్మెల్లి రంజిత్ గుప్తా అశోక్ నవీన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# కంబ సురేష్ తండ్రి పార్థివదేహానికి నివాళులర్పించిన జువ్వడి



మెట్ పల్లి మే 27 (వుదయం విలేఖరి) మెట్పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి కంబ సురేష్ తండ్రి బుధవారం వడదెబ్బతో మృతి చెందగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు సురేష్ తండ్రి పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు ప్రభుత్వపరంగా కాంగ్రెస్ పార్టీ పరంగా కంబ సురేష్ కు అండగా ఉంటామని జువ్వాడి కృష్ణారావు తెలిపారు ఈ పరామర్శలో జువ్వాడి కృష్ణారావు తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు బెజ్జారపు శ్రీనివాస్ అబ్దుల్ హఫీజ్ ఏజిపి మాజీ కౌన్సిలర్ గుంటుక విష్ణు తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగుల రాంగోపాల్ కుటుంబ సభ్యుల పరామర్శించిన యూనియన్ నాయకులు

కోరుట్ల మే 27 (వుదయం ప్రతినిధి) తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కోరుట్ల పట్టణానికి చెందిన సీనియర్ పాత్రికేయులు గంగుల రాంగోపాల్ మాతృమూర్తి ఇటీవల అనారోగ్యంతో పరమదించారు మంగళవారం టియుడబ్ల్యూజే రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు సయ్యద్ లాయక్ పాషా సీనియర్ జర్నలిస్ట్ వేములవాడ ప్రస్తుత ప్రధాన కార్యదర్శి సయ్యద్ అలీ లు



కోరుట్లలోని వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని వ్యక్తపరిచి పరామర్శించారు ఈ సందర్భంగా మృతురాలి చిత్రపటానికి నివాళులర్పించారు ఈ విషాదాన్ని తట్టుకునే ధైర్యాన్ని ఆ కుటుంబానికి ప్రసాదించాలని భగవంతుడిని ప్రార్థిస్తూ మృతురాలి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు

